
NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 07 / సంచిక : 11 / జూన్- 2020 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## రోజంతా తలనొప్పా? నొప్పి క్రమంగా పెరుగుతుందా? అయితే అనుమానించాల్సిందే



- ప్రతివారికి జీవితంలో ఏదో ఒక సమయాన ఒకసారి తలనొప్పి రావచ్చు.
- అన్ని తలనొప్పులకు కాదు... కొన్ని నొప్పులకే దీర్ఘరాల చికిత్సలు అవసరం.
- మాటి మాటికి తలనొప్పి వస్తుంటే మాత్రం డాక్టరును కలిసి కారణం కనుక్కొని చికిత్స తీసుకోవాలి.



డా॥ ఎన్.ఎ సాయికిరణ్
అసోసియేట్ ప్రొఫెసర్
న్యూరోసర్జరీ విభాగం


"సాధారణంగా మనం 'మెదడులో కణతులు'.... 'బ్రెయిన్ ట్యూమర్స్ అంటుంటాంగానీ వీటిలో ఎన్నో రకాలు. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది రెండు రకాల గురించి. ఒకటి మెదడు లోపల్నుంచి పుట్టుకొచ్చేవి వీటిని గ్లయోమాస్ అంటారు. రెండోది మెదడు పై భాగాల్లో ఏర్పడి మెదడును నొక్కుతుండేవి. వీటిలో కూడా చాలా రకాలున్నాయి. ముఖ్యంగా మెదడు పైన చుట్టూతా రక్షణగా ఉండే పొరల (మినింజెస్) నుంచి పుట్టుకొచ్చేవాటిని 'మినింజియోమాస్' అంటారు. ఇక మెదడుకు అనుసంధానంగా ఉండే నాడులపై కూడా కణతులు వస్తుంటాయి. వీటిని ఆయా భాగాలను బట్టి రకరకాల పేర్లతో పిలుస్తారు. వీటిలో ఎక్కువగా కనిపించేది శ్రవణనాడి మీద వచ్చే 'అకూస్టిక్ న్యూరోమా' కణతులు. ఇక మెదడు మధ్యలో ఉండే 'పిట్యూటరీ గ్రంథి' మీద కణతులు వస్తాయి. వీటిని పిట్యూటరీ కణతులంటారు. మెదడుకు వెలుపల ఉన్నప్పటికీ వీటిని 'బ్రెయిన్ ట్యూమర్స్' అంటారు. ఇవి మెదడుకు సమీపంలోనే ఉంటాయి. ఇవి పెరిగిన కొద్దీ మెదడును నొక్కుతూ దెబ్బతీస్తుంటాయి. ఇవే కాకుండా శరీరంలోని ఇతరత్రా భాగాల్లో తలెత్తే క్యాన్సర్ గడ్డల నుంచి ఆ కణాలు మెదడుకు పాకి... మెదడులో క్యాన్సర్ కణతులు పెరిగేలా చెయ్యచ్చు. వీటిని 'మెటాస్టాటిక్' లేదా సెకండరీ కణతులంటారు. ఇవి ఎక్కువగా మెదడు లోపలే వస్తుంటాయి."

### లక్షణాలేంటి :

ప్రధానంగా చెప్పుకోవాల్సింది తలనొప్పి, మెదడులో ఏరం కణితి పెరుగుతున్నా ప్రధానంగా కనిపించే లక్షణం ఇది. మన పుర్రె ఎముక చాలా ధృఢంగా ఉంటుంది, కాబట్టి లోపల ఏదైనా కణితి పెరుగుతుంటే కపాలంలో ఒత్తిడి పెరిగి తలనొప్పి మొదలవుతుంది. నెమ్మదిగా పెరిగే కణతులైతే అవి బాగా పెద్దగా అయ్యే వరకూ తలనొప్పి ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చు. వేగంగా పెరిగేవి అయితే వెంటనే తలనొప్పి మొదలవుతుంది. అయితే తలనొప్పి అనేది జలుబులా సర్వ సాధారణమైన సమస్య కాబట్టి ప్రతి తలనొప్పినీ అనుమానించడం, అది కణితి వల్లనే వస్తోందని గుర్తించడం అంత తేలిక కాదు... కాకపోతే తలనొప్పి వస్తున్న తీరునుబట్టి మెదడు కణతులున్నాయేమో అని అనుమానించే అవకాశం ఉంటుంది.

సాధారణంగా పార్శ్వ నొప్పి వంటి వాటిల్లో తలనొప్పి వస్తూ, పోతూ ఉంటుంది. మధ్యలో కొంత కొంత సమయం తలనొప్పి సమస్య అస్సలుండదు. టెన్షన్ రకం తలనొప్పిలో తల పట్టేసినట్టు, తల పైన పోటు వచ్చినట్టుగా నొప్పి ఉంటుంది గానీ, మెదడులో కణతుల మూలంగా వచ్చే తలనొప్పి వస్తూ తగ్గుతూ ఉంటుంది గానీ పూర్తిగా తగ్గదు. నిరంతరం కొంత నొప్పి ఉంటూనే ఉంటుంది. పైగా ఒకసారి కంటే మరోసారి నొప్పి తీవ్రత పెరుగుతుంటుంది. రోజంతా ఎప్పుడూ ఎంతోకొంత తలనొప్పి ఉండటం, క్రమేపీ తలనొప్పి తీవ్రత పెరుగుతుండటం అనుమానించాల్సిన లక్షణం. తలలో పెరుగుతున్న ఒత్తిడి మూలంగా తల ఎప్పుడూ బరువుగా ఉన్నట్టూ అనిపిస్తుంటుంది.

**మానసిక ఒత్తిడి, ఆందోళన, తీరికలేని శ్రమ సైతం కొంతమందిలో శిరోభారం కలిగిస్తుంటాయి.**




### వాంతులు :

తలనొప్పి తీవ్రంగా ఉన్నప్పుడు వాంతులు కూడా రావొచ్చు. వాంతి కాగానే తలనొప్పి కాస్త తగ్గినట్టు అనిపిస్తుంది. మళ్లీ కొద్దిసేపట్లోనే నొప్పి పెరిగినట్లనిపిస్తూ వేదన మొదలవుతుంది.

### చూపు తగ్గటం :

తలలో ఒత్తిడి పెరిగినప్పుడు ఆ ప్రభావం చూపు మీద పడుతుంది. దృశ్యనాడి కూడా మెదడులోని ముఖ్య భాగం కాబట్టి దీని మీద ఒత్తిడి పడినప్పుడు చూపు మసకబారుతుంది. కళ్లను నియంత్రించే నాడులు కూడా ప్రభావితమై ఒకటి రెండుగా (డిప్లోపియా) కనబడొచ్చు.

### భాగాన్ని బట్టి లక్షణాలు :

మెదుడలో కణితి పెరుగుతున్న భాగం ఏయే శారీరక అవయవాలను నియంత్రిస్తుందో ఆ భాగల్లో లక్షణాలు కనబడొచ్చు. ఉదాహరణకు ఫాల లంబికల్లో కణితి పెరుగుతుంటే ఉత్సాహం తగ్గి, స్తబ్ధుగా ఉండొచ్చు. ఎడమ వైపు కణితి పెరుగుతుంటే మాట తడబడొచ్చు. అలాగే ప్రదేశాన్నిబట్టి చెయ్యి, కాలూ కదలికలు దెబ్బతినొచ్చు. ఇలా ఆయా భాగాలను బట్టి లక్షణాలు కనిపిస్తాయి.

### ఫిట్స్ :

మెదడులో కణతులు తెచ్చే చికాకు కారణంగా ఫిట్స్ కూడా రావొచ్చు. ఈ సమయంలో స్పృహ కోల్పోవచ్చు.

### తెలివి తగ్గటడం :

తలలో ఒత్తిడి మరింతగా పెరిగిపోతే మెదడు పనితీరు, తెలివితేటలు, ప్రజ్ఞ తగ్గిపోవచ్చు.

### గుర్తించేదెలా :

తలనొప్పి వచ్చిన అందరికీ మెదడు స్కానింగ్‌లు చెయ్యటం అసాధ్యం, అనవసరం కూడా కాబట్టి ముందుగా లక్షణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. అనుమానం బలంగా ఉంటే సీటీస్కాన్ చేయాల్సి ఉంటుంది. ఇందులో కణితి ఉంటే తెలియటమే కాదు అది మెదడు లోపల ఉందా, బయట ఉందా, ఎంత సైజులో ఉంది వంటి వివరాలు తెలుస్తాయి.


మెదడులో కణితి ఉంటే ఆ విషయం హఠాత్తుగా తెలుసుకోవటం ఎవరికైనా ఆందోళన కలిగిస్తుంది. అందుకే కౌన్సిలింగ్ ఇచ్చి మెల్లగా విషయాన్ని వివరిస్తారు. ముఖ్యంగా అంతా తెలుసుకోవాల్సింది ఏమిటంటే ఒకప్పుడు మెదడు కణతులకు చికిత్స కష్టమేగానీ.... ఇప్పుడున్న అత్యాధునిక యంత్రపరికరాలు, అధునాన చికిత్సా పద్ధతులతో సమర్ధవంతంగా చికిత్సలు అందించవచ్చు.

ప్రశ్న - సమాధానం

# ఇవి మీకు తెలుసా.... ?




## రక్తదానం చేయండి - మీరు ప్రాణదాతలు కండి



**1. రక్తదానం ఎవరు చేయవచ్చు ?**

జ. ఎ) 18 సంవత్సరముల నుండి 60 సం॥ల మధ్య వయస్కులు

బి) ఆరోగ్యవంతంగా ఉండాలి

సి) ఎలాంటి అనారోగ్య సమస్యలు ఒక సంవత్సరం నుంచి ఉండకూడదు.

డి) హిమోగ్లోబిన్ 12.5 గ్రాముల పైన ఉండాలి.

ఇ) బిపి, పల్స్, టెంపరేచర్ సాధారణంగా ఉండాలి.

ఎఫ్) బరువు 45 కిలోలకు తగ్గకుండా ఉండాలి.

జి) ఆహారం తిన్న 4 గంటల లోపు రక్తదానం చేయవచ్చు.

**2. రక్తదానం గురించిన అపోహలు ఏమిటి ?**

జ. రక్తదానం చేసిన తర్వాత బలహీనపడిపోతామని, బరువు తగ్గిపోతామని, కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయని.

**3. ఒకసారి ఎంత రక్తం దానం చేయవచ్చు, చేసిన తర్వాత మరల ఎన్నిరోజులకు తిరిగి రక్తం ఇవ్వొచ్చు.**

జ. 350 మి.లీ నుంచి 4500 మి.లీ వరకు ఒకసారి దానం చేయవచ్చును, మగవారు 3 నెలల తర్వాత, మహిళలు 4 నెలలు తర్వాత తిరిగి రక్త దానం చెయ్యొచ్చు.

**4. రక్తదానం చేసిన తర్వాత తీసుకోవల్సిన జాగ్రత్తలు ఏమిటి.**

జ. పాలు, పళ్ళరసాలు, ఇతర ద్రవపదార్థములు బాగా తీసుకోవాలి, రక్తం ఇచ్చిన ఒక గంట వరకు పొగత్రాగరాదు, 2 గంటలపాటు డ్రైవింగ్ కు దూరంగా ఉండాలి, 24 గంటలపాటు మద్యం సేవించకూడదు, రక్తం ఇచ్చిన రోజు ఎటువంటి బరువులు ఎత్తకూడదు.

**5. రక్తదానం చేసిన వారి రక్తానికి ఏఏ పరీక్షలు నిర్వహిస్తారు ?**

జ. హెచ్ఐవి, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి, మలేరియా, సుఖవ్యాధుల (సిఫిలిస్) కు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారు.

**6. రక్త గ్రహీతకు సంబంధిత గ్రూపు రక్తం లేనపుడు ఏ గ్రూపు రక్తం ఎక్కించ వచ్చును ?**

జ. "O" గ్రూపు రక్తాన్ని ఎక్కించవచ్చును.

**7. నారాయణ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్తానికి సంబంధించిన ఏఏ ప్రొడక్ట్స్ లభిస్తాయి ?**

జ. రక్తం, ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్.

**8. రక్తదాతలు ఇచ్చిన రక్తం ఎన్ని రోజుల వరుకు నిల్వ ఉంటుంది.**

జ. ఎర్ర రక్తకణాలు 35 లేదా 42 రోజులు, ప్లాస్మా ఒక సంవత్సరం, ప్లేట్‌లెట్స్ ఐదు రోజుల వరకు.

**9. Leuko reduction యొక్క ప్రాముఖ్యత ఏమిటి?**

జ. బ్లడ్ యూనిట్స్‌లో ఉండే తెల్ల రక్త కణాలను తగ్గించే ప్రక్రియను Leuko reduction అంటారు, Leukocytes (తెల్ల రక్తకణాలు) వలన కొన్ని రకాల ట్రాన్స్‌ఫ్యూషన్ రియాక్షన్స్ వచ్చును. అవి FNHTR, HLA alloimmunization, cytomega lovirus transmission. Leuko reduction వలన పైన చెప్పిన రియాక్షన్స్‌ను తగ్గించవచ్చును.

---

COVID-19

కరోనాను జయించారు - పూర్తిగా కోలుకున్నారు

## కోవిడ్ - 19 వ్యాధికి నారాయణ హాస్పిటల్‌లో చికిత్సలందుకొని అక్కడ అందించిన సేవలకు సంతృప్తి చెందినవారి మనోగతం

భారత దేశంలో కరోనా వ్యాప్తి ఉధృతంగా ఉన్న జూన్ నెల, దేశంలోని ప్రజలందరూ కరోనా గురించి ఎంతో ఆందోళన చెందుతున్న సమయం, ఆ సమయంలోనే మా కుటుంబం మొత్తానికి కరోనా పాజిటివ్ రావడం జరిగింది, మేము కూడా చాలా ఆందోళన చెందాము. చికిత్స నిమిత్తం నారాయణ హాస్పిటల్‌లో జూన్ నెలలో అడ్మిట్ అయ్యాము. ఆ సమయంలో నారాయణ హాస్పిటల్‌లోని వైద్య బృందం చేసిన సేవలు నేను జీవితంలో మరచిపోలేను, ముఖ్యంగా డా॥ కె. కళ్యాణి గారు చేసిన సేవలు ఎప్పటికి మరచిపోలేను, ఎప్పటికప్పుడు మా ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నా భర్తకు అందుకు తగిన విధంగా చికిత్స అందించారు. ఆయనకు పునర్జన్మను ఇచ్చారు, కరోనా వ్యాధి తీవ్ర రూపం దాల్చకుండా ముందుగానే అందుకు తగిన ఇంజెక్షన్లను ఇవ్వడం జరిగింది. స్వంత వారే దగ్గరకు రాని అటువంటి సమయంలో వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి చేసిన సేవలు అభినందనీయం, అలాగే నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది అందించిన సేవలను మరచిపోలేను, వారు స్పందించిన తీరు నాకు చాలా బాగా నచ్చింది. సమయానికి మందులు ఇవ్వడం, భోజనం సమకూర్చడం వంటివి చక్కగా నిర్వర్తించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ సిబ్బందికి మరియు యాజమాన్యానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**లీలాశ్యామ్ సుందరి**
జూనియర్ సివిల్ జడ్జి
పుత్తూరు, చిత్తూరు జిల్లా.

నాకు నా సతీమణికి కరోనా పాజిటివ్ రావడంతో నారాయణ హాస్పిటల్‌కి వెళ్లి అడ్మిట్ అయ్యాము. అక్కడి వైద్యులు, నర్సింగ్, ఇతర సిబ్బంది మమ్ములను చాలా బాగా చూసుకున్నారు. కరోనాకు భయపడి సొంతవారు కూడా దగ్గరకురాని ఆ పరిస్థితులలో మేము కూడా చాలా ఆందోళన చెందాము. కానీ నారాయణ హాస్పిటల్ వైద్యులు మాకు చికిత్స అందించే విషయంలో చక్కగా స్పందించారు. నాకు గుండె సంబంధిత సమస్య ఉన్నప్పటికీ అందుకు తగిన మందులు సూచించారు. కరోనాకు ఎటువంటి చికిత్స అందించాలో తెలియని ఆ పరిస్థితులలో ఇక్కడి వైద్యులు ఎప్పటికప్పుడు లక్షణాలను గమనిస్తూ అందుకు తగిన విధంగా చికిత్స అందించారు. ఇమ్యూనిటీని పెంచేందుకు చక్కని ఆహారం సమకూర్చారు. నారాయణ హాస్పిటల్ సిబ్బంది చేసిన సేవలను నేను జీవితంలో మరచిపోలేను. ఈ సందర్భంగా సిబ్బందికి మరియు యాజమాన్యానికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

**వి. రాజారామ్**
OSD to Honble
Irrigation Minister, A.P


NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 07 / సంచిక : 12 / జులై - 2020 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

# కాలేయాన్ని కాపాడుకోండి



- అత్యంత కీలకమైన అవయవాల్లో కాలేయం ప్రధానమైనది.
- హెపటైటిస్ బి అందరిలోనూ దీర్ఘకాలిక సమస్యగా పరిణమించకపోవచ్చు.
- 6 నెలలకన్నా ఎక్కువగా వుంటే దీర్ఘకాలిక దశగా (క్రానిక్ హెపటైటిస్ బి) పరిగణిస్తారు.
- ఇప్పుడు ఈ ఇన్‌ఫెక్షన్‌కు మంచి మందులు అందుబాటులో వున్నాయి.
- కాలేయం ఆరోగ్య కరమైన భాగాన్ని ఉంచేస్తే అది మళ్లీ మామూలు సైజుకు పెరుగుతుంది.

హెపటైటిస్ అనగా కాలేయానికి చెందిన వ్యాధి. ఇవి వైరస్, బ్యాక్టీరియా, ప్రోటోజోవా, కొన్ని మందులు మొదలైన వివిధ కారణాల వలన కలుగుతుంది. వీనిలో వైరస్ వలన కలిగే హెపటైటిస్‌ను వైరల్ హెపటైటిస్ అంటారు. వైరస్ అనగా జీవజాలంపై దాడి చేసే అతి సూక్ష్మమైన కణాలని అర్థం. హెపటైటిస్ వైరస్‌లు ఒక వ్యాధికారక వైరస్‌ల సమూహం. ఇవి అన్నీ వైరల్ హెపటైటిస్ వ్యాధిని కలుగజేస్తాయి. ఈ కాలేయ సంబంధిత వ్యాధికి చెందిన వైరస్ ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్ ఇలా ఆరు రకాలుగా విభజించారు. వీటిలో హెపటైటిస్-ఎ, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి లు మానవ శరీరంపై తీవ్ర ప్రభావాన్ని చూపడమే కాకుండా ప్రాణాంతకాలుగా పరిణమిస్తాయి.

హెపటైటిస్-ఎ (HAV) ఇది సాధారణంగా కనిపించే పచ్చకామెర్ల వ్యాధి. 'ఫికో ఓరల్ రూట్' అంటే మనం తాగే నీరుగానీ, ఆహారంగానీ కలుషితమైనా అది నోటి ద్వారా తీసుకున్నపుడే కాదు, మలరంధ్రాల ద్వారా కూడా శరీరంలోకి వైరస్‌లు చేరి హెపటైటిస్-ఎ సంభవించేందుకు ఆస్కారం ఉంది.

హెపటైటిస్-బి (HBV) ఇది హెపటైటిస్-ఎ కన్నా అత్యంత ప్రమాదకర వ్యాధి. ముఖ్యంగా ఇది రక్త మార్పిడి వల్ల ఎక్కువగా వచ్చే వ్యాధి. కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడేవారి రక్తాన్ని వేరొకరికి ఎక్కించినపుడు ఈ వ్యాధికారక వైరస్‌లు వ్యాప్తి చెందుతాయి. అలాగే ఈ వ్యాధితో బాధపడేవారి సిరంజ్‌ని వేరొకరికి వాడినా.... ఆ క్రిములు సంక్రమిస్తాయి. ఈ వ్యాధి సోకిన గర్భిణీ ద్వారా తన బిడ్డకు కూడా ఈ వ్యాధి వస్తుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న వారితో లైంగిక సంపర్కాలు జరిపినా... ఈ వ్యాధి లక్షణాలు ప్రారంభమై... హెపటైటిస్‌గా, లివర్ క్యాన్సర్‌గా, సిరోసిస్‌గా మారి ప్రాణాంతకమవుతుంది. రోగక్రిమి శరీరంలో ప్రవేశించినప్పటి నుండి రోగలక్షణాలు మొదలయ్యే వరకు సాధారణంగా రెండు నుండి నాలుగు వారాల వరకు ఉంటుంది. హెపటైటిస్-బి టీకాతో ఈ వ్యాధిని నిరోధించవచ్చు.

హెపటైటిస్-సి (HCV) ఇది హెపటైటిస్-బి తో కూడిన అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. హెపటైటిస్-బి కనీసం వ్యాక్సిన్ వేసి నిలువరించవచ్చు కానీ దీనిని మాత్రం ఎలాంటి పద్ధతులలోనూ నిలువరించలేం అంటే ఇది ఎంత ప్రమాదకరమైనదో అర్థం చేసుకోవచ్చు. కలుషిత సూదుల ద్వారా, అవసరార్థం ఇతరుల నుండి రక్తం స్వీకరించే సమయంలో.... తగు పరీక్షలనీ, జాగ్రత్తలనీ, తీసుకోకుండా ఆదరాబాదరా పడితే ఆ వ్యక్తికి హెపటైటిస్-సి ఉంటే ఈ వ్యాధి క్షణాలలో సంక్రమిస్తుంది. కాలక్రమంలో ఇది లివర్‌సిరోసిస్‌గా, లివర్ క్యాన్సర్‌గా మారి ప్రాణాంతకం కూడా కావచ్చు.

## వైరల్ హెపటైటిస్ లక్షణాలు :

ఈ వైరస్ సోకిన క్రమంలో ఈ వ్యాధి లక్షణాలు బైటపడేందుకు 15 నుంచి 20 రోజుల సమయం పట్టేందుకు అవకాశం ఉంది. చలిజ్వరం, తలనొప్పి, తీవ్రమైన ఒళ్లునొప్పులు, వికారంగా ఉండటం, విరేచనాలు కావటం, ఆకలి తగ్గిపోవటంతోపాటు మూత్రం పసుపు వర్ణంలో పోయటం, కళ్లు, నాలుక పచ్చగా మారిపోతుంది. చేతులు, కాళ్ల గోర్లు కూడా పచ్చగా మారుతుంటాయి. కాలేయ భాగం విపరీతమైన నొప్పిగా మారుతుంది. కాలేయం కొద్దికొద్దిగా పెరుగుతూ ఉంటుంది. దీనితోపాటు ప్లీహం కూడా పెరిగే ఆస్కారం ఉంది. ఒళ్లంతా దద్దుర్లు, దురదలు వస్తాయి. నడిచేందుకు కూడా వెసులుబాటు ఇవ్వని కీళ్లనొప్పులు, మలం ద్వారా తెల్లని పదార్థాం శరీరం నుండి బయటకు రావడం ఈ వ్యాధి లక్షణాలు.

## వ్యాధి నిర్ధారణ :

ఎలీషా టెస్ట్ ద్వారా వైరల్ హెపటైటిస్ పాజిటివ్ లేదా నెగిటివ్‌గా తెలుసుకోవచ్చు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా కాలేయ పరిస్థితిని నిర్ధారించుకోవచ్చు. మూత్ర పరీక్షలు చేస్తే అందులో బైల్ పింగ్మెంట్స్ కనిపిస్తాయి, అలాగే రక్త పరీక్షలలో సీరం ఎంజైమ్స్, సీరం బెలురూబిన్ ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఇక లివర్ ఫంక్షన్ టెస్టుల్లోనూ మన కాలేయంలో జరిగిన పరిణామాలను నిర్ధారించుకోవటమే కాకుండా లివర్ మార్కర్స్ ద్వారా వైరస్ కారకాలను ఇట్టే గుర్తించి, నిపుణులైన వైద్యుల సలహా, సూచనల మేరకు తగిన వైద్యాన్ని చేయించుకుంటే హెపటైటిస్-ఎ ని నాలుగు వారాలలోనే తగ్గించుకోవచ్చు. హెపటైటిస్-బి,సి లను అంత తేలికగా నయం చేయలేము.

## జాగ్రత్తలిలా :

హెపటైటిస్ వచ్చిన వారిలో ఎక్కువ మంది వాంతులు, వికారంతో బాధపడుతుంటారు. వీరికి గ్లూకోజ్ ఎక్కువగా ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. అందుకు గానూ గ్లూకోజ్‌తోపాటు పళ్లరసాలు, కొబ్బరినీళ్లు తాగించాలి. అవసరమైతే నరాల ద్వారా కూడా సిలెన్ రూపంలో గ్లూకోజ్ ఎక్కించాల్సి ఉంటుంది. అలాగే విటమిన్-సి ఎక్కువగా ఉండే పళ్లనుగానీ, టాబ్లెట్స్ గానీ ఇవ్వాలి, అలాగే అవసరం మేరకు విటమిన్-సి ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. వైద్యుల సలహా మేరకు చికిత్స తీసుకోవడం ముఖ్యం.


※ ※ ※

శానిటైజ్ చేసుకుంటూ జాగ్రత్తలు పాటిద్దాం - కోవిడ్‌ను అంతం చేద్దాం...

# డాక్టర్స్ డే ప్రత్యేకం

**రోగుల పాలిట దేవుడు... అందరికీ ఆరాధ్యుడు**

డా॥ బీసీ చంద్ర రాయ్



వైద్యులందరకీ డా॥ బి.సి రాయ్ ఆదర్శం, అనితరసాధ్యమైన సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకమై, రాజకీయాల్లో అడుగుపెట్టి, ముఖ్యమంత్రి పదవిని అలరించిన గొప్ప మహనీయుడు డా॥ బి.సి రాయ్. అలాగే తాను చనిపోయే రోజు కూడా రోగులకు వైద్య సేవలందించిన గొప్ప సేవకుడు. భారతరత్న డా॥ బి.సి రాయ్ జన్మదినం రోజున "డాక్టర్స్ డే" జరుగుతుంది, ఈ సందర్భంగా వైద్యులందరికీ డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

**డా॥ S.P. రావు**
డీన్, నారాయణ మెడికల్ కళాశాల

ప్రస్తుతం ప్రపంచం అంతా ఎదుర్కొంటున్న ఒకే సమస్య కోవిడ్-19, కరోనా బారినుండి ప్రజలను కాపాడేందుకు ఎంతో మంది వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారు, కుటుంబ సభ్యులను వదిలి రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. డా॥ బి.సి రాయ్ జన్మదినం రోజున జరుపుకునే ఈ "డాక్టర్స్ డే" సందర్భంగా వైద్యులందరకీ నా శుభాకాంక్షలు.

**డా॥ ఎస్. సతీష్ కుమార్**
సీఈవో, నారాయణ హాస్పిటల్

పవిత్రమైన వృత్తి.... దాని పట్ల ఎనలేని గౌరవం - వ్యాధి ఏ రూపంలో ఉన్నా - రోగులతో ఆయన సంభాషించే పద్ధతి - వ్యాధి నుండి పూర్తిగా కోలుకుంటాననే మానసిక స్థైర్యం వారిలో కలిగించడం ఇవే... డా॥ బి.సి రాయ్ గారిని గొప్ప వైద్యునిగా నిలిపాయి. వారి జయంతి రోజును 'డాక్టర్స్ డే' గా నిర్ధారించారు. ఆయన జీవిత చివరి దశలో కూడా వైద్య సేవలు అందిస్తూనే గడిపారు. ఆ స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని కోరుకుంటూ సహచర వైద్యులకు 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు.

**డా॥ బిజురవీంద్రన్**
అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్, నారాయణ హాస్పిటల్

పదిమందకి ఉపయోగపడాలనే సదాశయంతో చేసే పని ఏదైనా - వారికి సమాజంలో మనుగడ, మరచిపోలేని గుర్తింపు తెచ్చిపెడతాయి. వ్యాధిగ్రస్తులకు ఆరాధ్యదైవం-భారతరత్న పురస్కార గ్రహీత అయిన డా॥ బి.సి రాయ్ గారు తన సేవల ద్వారా ఉత్తమ వైద్యునిగా, మంచి పరిపాలనాపరులుగా ప్రజల అభిమానాన్ని పొందారు. వారి జయంతి రోజును 'డాక్టర్స్ డే' గా జరుపుకుంటున్నాం అంటే వారి విశిష్టత ఏమిటో తెలుస్తుంది. వైద్యరంగ ప్రముఖులు, సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని కోరుకుంటూ 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు.

**డా॥ ప్రభాకర్**
మెడికల్ అడ్మినిస్ట్రేటర్, నారాయణ హాస్పిటల్

ముందుగా అందరికీ 'ప్రపంచ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు' మనం ప్రతి సంవత్సరం డా॥ బి.సి రాయ్ గారి జయంతిని ప్రపంచ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) గా జరుపుకుంటున్నాం. వృత్తిపట్ల ఆయనకున్న మమకారం, ఆరోగ్య సమస్య ఏదైనా పరిష్కరించగల సామర్థ్యం, కృషి వారిని ఆయారంగాల్లో విజేతగా నిలిపాయి. వైద్య రంగంలోనే కాకుండా సేవాతత్పరత గల ప్రజానాయకులుగా కూడా వారు సుపరిపాలన సాగించారు.... ప్రతిగా ప్రతిష్ఠాత్మక 'భారతరత్న' పురస్కారాన్ని అందుకుని, నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు. వారు చూపిన మంచి మార్గంలో మనందరం పయనం సాగించాలని ఆకాంక్షిస్తున్నాను.

**డా॥ తిరునావుక్కరసు**
ప్రొఫెసర్ & హెచ్‌ఓడి
సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం
నారాయణ హాస్పిటల్

## COVID-19

**కరోనాను జయించారు - పూర్తిగా కోలుకున్నారు**

## కోవిడ్ - 19 వ్యాధికి నారాయణ హాస్పిటల్‌లో చికిత్సలందుకొని అక్కడ అందించిన సేవలకు సంతృప్తి చెందినవారి మనోగతం

నేను గవర్నమెంట్ సర్వే విభాగంలో పని చేసి రిటైర్ అయ్యాను ప్రస్తుతం తిరుపతిలో ఉంటున్నాను. ఎంతో జాగ్రత్తగా ఉన్నప్పటికీ నేను కరోనా బారిన పడ్డాను, చికిత్స నిమిత్తం తిరుపతిలోనే ఓ ఆసుపత్రి నందు చేరాను, అక్కడ చికిత్స తీసుకుంటున్నప్పటికీ కరోనా నా పై తీవ్ర ప్రభావం చూపడంతో నా ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా మారింది. బ్రతుకుతానో లేదో అనే సమయంలో నేను మెరుగైన చికత్స నిమిత్తం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగింది. ఇక్కడ వైద్యులు నన్ను అడ్మిట్ చేసుకుని అవసరమైన పరీక్షలు నిర్వహించి, మెరుగైన చికిత్స అందించి నేను కోలుకునేలా చేశారు. నా ప్రాణాలను కాపాడారు. ఏమిచ్చి వారి ఋణం తీర్చుకోగలను, నిజంగా వైద్యులు దైవ సమానులు అన్న మాటకు అర్థాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

**శౌరి రాజన్**
రిటైర్డ్ సర్వేయర్, కె.టి రోడ్, తిరుపతి

నేను వృత్తి రీత్యా పోలీస్ కానిస్టేబుల్‌ని ఆగష్టు నెలలో నాకు కరోనా వ్యాధి సోకింది, తీవ్రమైన జ్వరంతో నేను బాధపడుతూ నారాయణ హాస్పిటల్‌లో చేరాను. అప్పటికే అక్కడ మా పోలీస్ డిపార్ట్‌మెంట్ లోని అన్నిస్థాయిల ఉద్యోగులు చాలా మంది అక్కడ ఉన్నారు. నారాయణ హాస్పిటల్‌లోని కోవిడ్ వైద్య బృందం డా॥ ప్రేమ్‌దీప్, డా॥ కళ్యాణి, డా॥ మనోజ్ గార్లు మమ్ములను చాలా బాగా చూసుకున్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ, అందుకు తగిన విధంగా చికిత్సలు అందించారు. ముఖ్యంగా నా పై కరోనా చాలా తీవ్ర ప్రభావం చూపింది. తీవ్రమైన జ్వరం నన్ను వారం రోజుల చాలా ఇబ్బంది పెట్టింది. సుమారు 20 రోజులు హాస్పిటల్‌లో అడ్మిషన్‌లోనే ఉన్నాను. డాక్టర్లు నా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కరోనా తీవ్రత పెరగకుండా ఎప్పటికప్పుడు మందులు, ఇంజెక్షన్లు ఇచ్చి కాపాడారు. నర్సులు చేసిన సేవలు కూడా మరచిపోలేం వారు కూడా మమ్మలను చాలా బాగా చూసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ వైద్యులకు, యాజమాన్యానికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

**శివకుమార్**
పోలీస్ కానిస్టేబుల్, 1 టౌన్, నెల్లూరు.

NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 08 / సంచిక : 01 / ఆగష్టు - 2020 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

# తల్లిపాలు బిడ్డకు పోషణ... ఎదిగేందుకు రక్షణ...



**నిజమే....**

అప్పుడే పుట్టిన శిశువుకు తల్లి ఇచ్చే చనుబాలకు (మొర్రుపాలు) మరేదీ సాటిరాదు... అవి బిడ్డకు తొలిపోషణ... శిశువు ఎదుగుదలకు రక్షణ అందిస్తాయి. అంతేకాదు బిడ్డలో రోగనిరోధక శక్తిని వృద్ధి చేస్తాయి. వారు పెద్దయ్యాక కొన్ని వ్యాధుల ముప్పునుండి తప్పించడానికి ఎంతగానో తోడ్పడతాయి. అందుకే పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు త్రాగించాలి అని వైద్యశాస్త్రంతోపాటు... కుటుంబ పెద్దలు పదే పదే చెబుతుంటారు. ఇంకో ప్రత్యేకమేంటంటే శిశువు అవసరాలకు తగ్గట్లుగా తల్లిపాలు మారుతూ రావడం. 1, 4 రోజుల మధ్యన వచ్చే ముర్రుపాలు (కొలెస్ట్రామ్) అమృతంతో సమానం. 5, 14 రోజులలో వచ్చేపాలు బిడ్డ ఎదుగుదలకు ఎంతో కీలకం. శిశువుకు ఎంతో శక్తినిస్తాయి కూడా... వీటిలో వివిధ రకముల పోషకాలు (90% నీరు, పిండిపదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, 5% ఖనిజాలు, 2% విటమిన్లు) ఉంటాయి. ఇవన్నీ బిడ్డ ఎదుగుదలకు సాయంచేస్తాయి...

**ఆగష్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవం**

### కాబోయే అమ్మకోసం....

- తల్లి పాల ఆవశ్యకత గురించి తల్లులకు అవగాహన కలిగించాలి.
- తల్లి పాల వలన కలిగే లాభాలను తల్లికి వివరించాలి.
- గర్భవతి నుంచి బాలింతగా మారే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- గర్భవతులు పోషక ఆహారము, సమతుల్య ఆహారము తప్పనిసరిగా తీసుకోవాలి.

### గర్భవతిగా ఉన్నపుడు.....

- రొమ్ములను ఆరోగ్యంగా చూసుకోవాలి, రొమ్ముల పరిమాణము, రొమ్ములపై ఎలాంటి గడ్డలు, రొమ్ముల కొనలు చీలినట్లు ఉండడం తదితర జాగ్రత్తలు పాటించడం రొమ్ముల పరిశుభ్రత మరియు తల్లి పాల వల్ల లాభాలను వివరించాలి.

### బాలింత తీసుకోవలసిన జాగ్రత్తలు

- సాధారణ కాన్పు జరిగిన తర్వాత ఒక గంటకు, సిజేరియన్ కాన్పు తర్వాత 4 నుండి 6 గం॥లకు తల్లి పాలిచ్చేలా చూడాలి.
- మొట్టమొదట వచ్చే తల్లిపాలలో "కొలాస్టం" ఉండటం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.
- బిడ్డకు తల్లి పాలిచ్చిన ప్రతిసారి రొమ్ములను శుభ్రం చేసుకోవాలి.
- తల్లి బిడ్డకు మొదటి 24 గం॥లలో ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి తర్వాత ప్రతి 3-4 గం॥ల వ్యవధిలో ఒకసారి పాలివ్వాలి.
- బిడ్డ మొదటి వారం తరువాత బిడ్డ అవసరాన్ని బట్టి తల్లి తన ఆహారాన్ని (పోషక) ద్రవ పదార్థంలో తీసుకోవాలి.
- బిడ్డకు ఎప్పుడు ఆకలి వేసినా తల్లి పాలు ఇవ్వాలి.
- బిడ్డకు తల్లి పాలు ఎన్నిసార్లయినా ఇవ్వవచ్చు.

### బిడ్డకు తల్లి పాలు ఇవ్వటానికి (మళ్లీ మళ్లీ) ఎంత సమయం తీసుకోవాలి ?

- ❖ 5 నుంచి 10 నిమిషాల సమయం చాలు.
- ❖ తల్లి బిడ్డకు పాలు ఇచ్చిన తరువాత బిడ్డను నిలబెట్టునట్లు ఉంచాలి (పడుకోబెట్టకూడదు)
- ❖ బిడ్డకు తల్లి ఒక రొమ్ము నుంచి పాలు ఇచ్చిన తరువాత మరియొక రొమ్ము నుంచి పాలు ఇవ్వవలసి వస్తే కొంత విశ్రాంతి అవసరం. రాత్రి సమయంలో పాలు ఇవ్వవలసి వస్తే 4 నుంచి 5 గం॥ల లోపు విశ్రాంతి ఇవ్వాలి.
- ❖ తల్లి పాలు తరచూ ఇవ్వటం వల్ల బిడ్డకు, తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది.
- ❖ బిడ్డకు తల్లి పాలు ఇచ్చేటపుడు తల్లి (రొమ్ము) నిప్పల్ బిడ్డ నోటికి పూర్తిగా అందేలా అందించడం వలన బిడ్డ పాలు ఎక్కువగా తీసుకోవడానికి వీలు కలుగుతుంది. (పాలు ఎక్కువుగా ఉత్పత్తి అగును)
- ❖ తల్లి పాలు ఇచ్చేటపుడు బిడ్డ యొక్క చెవి, భుజం మరియు నడుము భాగం ఒకే వైపు ఉండేలా చూసుకోవాలి.
- ❖ సిజేరియన్ చేసుకున్న తల్లి పాలు ఇచ్చేటపుడు తగు జాగ్రత్తలు పాటించాలి.



**డా॥ వి. సీతాలక్ష్మి**
కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల
చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్



**డా॥ యస్. లావణ్య**
కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల
చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

మిగతా...2వ పేజీలో



**జాగ్రత్తలు పాటిస్తే జనాబాలెక్కల్లో వుంటాం - కేర్‌లెస్‌గా వుంటే కరోనా లెక్కల్లో వుంటాం...**

మొదటి పేజీ తరువాయి

***తల్లికి పాలు ఒక రోజుకి ఎంత ఉత్పత్తి అవుతుంది ?***

- మొదటి 3 రోజుల వరకు 100 మి.లీ/24గం॥ మరియు 10వ రోజు నాటికి 150 మి.లీ/24గం॥ పెరుగతాయి.
- తల్లి పాలు సరిపోనప్పుడు వేడి నీళ్లను బిడ్డకు అప్పుడప్పుడు త్రాగించాలి.

***ఎప్పటి వరకు తల్లి పాలు తాగించాలి ?***

- 6 నెలల వరకు ఖచ్చితంగా తాగించవలెను
- రెండు సంవత్సరముల వరకు తాగించవచ్చు.
- తల్లి పాలు ఇచ్చేటపుడు ఎటువంటి ఆహారం పెట్టకూడదు, ఆహారం పెట్టేటపుడు పాలు ఇవ్వకూడదు. ఏదైనా ఒకటే చేయాలి.

***తల్లి పాలు ఇచ్చేటపుడు వచ్చే సమస్యలు***

- తల్లి పాలు ఇచ్చే సమయంలో ఏదైనా రొమ్ముకు సంబంధించిన వ్యాధి ఉన్నట్లయితే తాత్కాలికంగా పాలు ఇవ్వడం ఆపాలి.
- మానసిక ఒత్తిడి (వేదన) ఉన్నపుడు పాలు సవ్యంగా ఇవ్వలేరు.
- రొమ్ము నందు పాల ఉత్పత్తి తక్కువగా ఉన్నపుడు ఇవ్వకూడదు.
- మందులు

***బిడ్డకు సంబంధించిన సమస్యలు***

- పుట్టుకతో బరువు తక్కువగా ఉన్నపుడు
- నెలలు తక్కువగా పుట్టిన పిల్లలు
- శ్వాసకు సంబంధించిన వ్యాధులు
- ముక్కుకి సంబంధించిన వ్యాధి (గాలి పీల్చడం)

***తల్లి పాలు ఇచ్చే సమయంలో చిన్న పిల్లల వైద్యులను సంప్రదించాలి.***

- బిడ్డ యొక్క ఎదుగుదల తక్కువగా ఉన్నపుడు
- బిడ్డ పాలు తాగటానికి తాగటానికి మధ్యలో ఏడవడం.
- మూత్ర విసర్జన సరిగా లేక పోవడం.
- మూత్రం రంగు మారడం మరియు తక్కువగా పోవడం.



### ఇరువురి ఆరోగ్యానికి :

**తల్లి బిడ్డకు పాలివ్వడం ద్వారా బిడ్డ ఆకలి తీరుతుంది. కాబట్టి బిడ్డకు మాత్రమే ఉపయోగం అంటే పొరపాటే! పాలివ్వడం తల్లికి కూడా ఉపయోగమే... ఎలాగంటే**

- పాలు తయారైనంతకాలం బిడ్డకు పాలివ్వడం వలన భవిష్యత్తులో తల్లికి రొమ్ము ఒవేరియన్ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.
- బిడ్డకు పాలిచ్చిన ప్రతిసారి తల్లి పిట్యూటరీ గ్రంధి నుండి ఆక్సిటోసిన్ అనే హార్మోన్ విడుదలవుతుంది.

# COVID-19

## కోవిడ్ - 19 వ్యాధికి నారాయణ హాస్పిటల్‌లో చికిత్సలందుకొని అక్కడ అందించిన సేవలకు సంతృప్తి చెందినవారి మనోగతం

### ఎంతో భద్రంగా... మరెంతో ఉన్నతంగా

కరోనా కట్టడిలో భాగంగా విధులు నిర్వహిస్తూ ఎంతో మంది పోలీసులు కరోనా బారిన పడడం జరిగింది. వారందరికీ నారాయణ హాస్పిటల్ వైద్యులు చక్కటి వైద్యం అందించి, వారందరి ప్రాణాలు కాపాడారు. అలాగే కరోనా బారిన పడ్డ ఎంతో మంది సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడారు. నారాయణ హాస్పిటల్ వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమించి, తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టారు. తద్వారా ఆ కుటుంబాలలో ఆనందం నింపారు. ఈ సమయంలో వారు చేసిన సేవలు అమోఘం. ఒక్క మాటలో చెప్పాలంటే Really Fentastic ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ సిబ్బందికి మరియు యాజమాన్యానికి పోలీస్ శాఖ తరపున నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

వై. హరనాథ్ రెడ్డి
D.S.P, Nellore.


NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆధునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి...
నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

హాస్పిటల్‌లోని విభాగాలు

సూపర్ స్పెషాలిటీలు

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

స్పెషాలిటీలు

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం

పడకలు : 1,580 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

సంప్రదించవలసిన అధికారులు

డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ వై.వి. ప్రభాకర్ (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)